

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 17 మార్చి 2025 పేజీలు 8


## దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు

# మండిపడ్డ కాంగ్రెస్

▶▶ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దగ్ధం ▶▶ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యాఖ్యలు గర్హనీయం ▶▶ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

▶▶ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంస్కారం చూసి ప్రజలు చీత్కరించుకుంటున్నారు ▶▶ ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తే చూస్తూ ఉరుకోం...



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు సభ సాంప్రదాయాన్ని, రూల్స్ ను మరచి పోయి దళిత స్పీకర్ ను అవమానించి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఇది మంచి పద్దతి కాదని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మండిపడ్డారు.

దళిత స్పీకర్ పై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీమంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతూ..బీఆర్ ఎస్ పార్టీ నేతలకు దళితులంటే ఎప్పుడూ చిన్నచూపే ఉందన్నారు. దళితుడిని సీఎం చేస్తామని కేసీఆర్ మాయమాటలతో తెలంగాణ రాష్ట్రా న్ని పదేళ్లు పాలించారే గాని దళితులకు ఇచ్చిన ఆ హామీని నెరవేర్చారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు సము చిత స్థానం కల్పించి స్పీకర్, డిప్యూటీ సీఎం లను చేసిందని గుర్తు చేశారు. మిగతా 2లో

## సీనియర్ సిటిజన్స్ సేవలు అభినందనీయం

**-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**




అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ కు చెందిన సీనియర్ సిటిజన్స్ ప్రజల కోసం చేస్తున్న సేవలను మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు.శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్,ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం బికెగూడలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఎమ్మెల్యే సీనియర్ సిటిజన్స్ కు వైద్య పరీక్షల పరికరాలు,ట్యాబ్ లెట్స్ తో ఉన్న కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వయసును సైతం లెక్క చేయకుండా సీనియర్ సిటిజన్స్ ప్రతి వేసవిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ,పేదల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటివి చేస్తూ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.అటువంటి వారు నిండు నూరేళ్ళు ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.తమ ఆరోగ్య సంరక్షణ పట్ల కూడా శ్రద్ధ వహించాలని సీనియర్ సిటిజన్లను కోరారు.అనంతరం ఆస్టర్ ప్రైమ్ తరపున రూ.10లక్షల చెక్కును సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య భద్రత కోసం శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ కు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు,శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ పార్థసారధి,మాణిక్ రావ్ పాటిల్,ప్రైమ్ హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్ సుష్మ, డాక్టర్ రవిశంకర్,డాక్టర్ అనంత రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,రాజేశ్ ముదిరాజ్,కూతురు నర్సింహ, గోపిలాల్ చౌహాన్,బలరాం,వనం శ్రీనివాస్,హరి, మధు తదితరులున్నారు.

## ఇష్టానుసారంగా నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధ నగర్‌లో ఇష్టానుసారంగా పరిమితులు మించి నిర్మాణాలు కొనసాగిస్తు న్నారు. పాత నిర్మాణాన్ని సగం కూల్చి ముందుకు జరిపి నిర్మాణం కొనసాగిస్తున్నా స్థానిక బిల్డర్ ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసారు. వెంటనే ఈ నిర్మాణాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఫిర్యాదుదారులు కోరుతున్నారు.

## రక్త దానం చేద్దాం - ప్రాణ దాతలుగా నిలుద్దాం

▶▶ మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ వారి బ్లడ్ డోనేషన్ క్యాంప్ ప్రారభోత్సవంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి ▶▶ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం లక్ష్యంతో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ముందుకు సాగుతుంది

▶▶ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంకర్




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని బ్యాంబు ట్రీ పార్క్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై రక్తాన్ని ప్రయోగశాలలో తయారు చేయలేం, కాబట్టి రక్తం కావాలంటే దాతలు ముందుకు రావాల్సిందే కానీ సాధారణ ప్రజానీకంలో చాలా మందికి రక్తదానం పట్ల అపోహలు ఎక్కువయ్యాయని, ఆరోగ్యానికి ముప్పు వస్తుందనే భయం విడనాడాలని సూచించారు. సమాజ హితం కోరుతు ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మిగతా 2లో

# దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు మండిపడ్డ కాంగ్రెస్



**మొదటిపేజీ తరువాయి.** కాంగ్రెస్ పార్టీ దళితులను అలాంటి అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టిందని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలలో అనేక పర్యాయాలు స్పీకర్ ను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదా లు తెలిపే సందర్భంలో స్పీకర్ పట్ల , ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడా న్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఇకనైనా బేషరతుగా స్పీకర్ కు క్షమాపణ చెప్పాలని, ఇకనైనా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు , స్పీకర్ పట్ల చులకనగా మాట్లా డే విధానానికి స్వస్తి పలకాలని ఆయన సూచించారు. అసెంబ్లీ సమావేశానికి వెళ్ళిన సమయంలో ఏ పార్టీ ప్రజా ప్రతినిధులైనా సభా సాంప్రదాయాలను, సభాపతిని గౌరవిం చాల్సిన బాధ్యత వారిపై ఉంటుందన్నారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చాలా ఉన్నతంగా, గొప్పగా ధన్యవాదాలు చెప్పాల్సిన ప్రతిపక్ష సభ్యులు దళిత స్పీకర్ ను అవహేళనగా మాట్లాడటం ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉంద న్నారు. స్పీకర్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చులకనగా మాట్లాడటం,ఆయన చర్యకు మద్దతు పలుకుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసే విధంగా ఉందని వ్యాఖ్యానించారు. మీ సంస్కారం చూసి తెలంగాణ ప్రజలు చీత్క రించుకుంటున్నారన్నారు. అసెంబ్లీ ప్రజా స్వామ్యానికి దేవాలయంలాంటిదని, అలాం టి అసెంబ్లీలో సభను నియంత్రిస్తూ, ఆర్డర్లో పెడుతూ, సజావుగా నడిపించడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి భారత రాజ్యాంగం స్పీకర్ కు విశేష అధికారాలు ఇచ్చిందని మైనంపల్లి గుర్తు చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గురించి, ఒక సభ్యుడు శాసనసభ వెలుపల అనుచిత వ్యాఖ్యలు చేసిన విష యంలో, ఆనాడు ఎథిక్స్ కమిటీకి పంపించి వారి సభ్యత్వాన్ని రద్దు చేసిందని గుర్తు చేశా రు.సభ సాంప్రదాయాలు కాపాడ టానికి స్పీకర కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్పీకర్ ను అవమానించినందుకు అసలు జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాల్సి ఉందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, అసెంబ్లీ సభసాంప్రదాయాల పైన గౌరవం ఉంది కాబట్టి ఈ సెషన్ మొత్తం జగదీష్ రెడ్డిని పూర్తిగా సస్పెండ్ చేయాలని, అదే విధంగా సభ్యుడి వ్యవహార శైలిపై ఎథిక్స్ కమిటీకి పంపి, విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోవాలని మైనంపల్లి హన్మంతరావు సూచించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బీ కే శ్రీనివాస్,జీవన్ రెడ్డి, గుండా నిరంజన్,ఎస్ ఆర్ ప్రసాద్,సనాదీ శంకర్, పిట్టల శ్రీనివాస్,పిట్టల నాగరాజు, రాందాస్ సంతోష్ ముదిరాజ్,బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్,ఉమేష్ సింగ్,ఆశా, విజయ లక్ష్మి,ప్రభ,నాగరాజు, వెంకటేష్, ధరణ్ కుమార్, కుట్టి శ్రీనివాస్, ఇస్తారి, కన్నా,కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం చేద్దాం – ప్రాణ దాతలుగా నిలుద్దాం



**మొదటిపేజీ తరువాయి...** సామాజిక కార్యకర్త, కార్యక్రమ నిర్వాహకులు చేపూరి శంకర్ మాట్లాడుతూ దేశంలో తలసేమియా బాధితుల రోజుకు 12వేల మంది మరణిస్తున్నారని, వారి ప్రాణాలను కాపాడడానికి తాము సామాజిక సేవకులం నిరంతరం బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి శిబిరంలో 33 మంది బ్లడ్ డొనేట్‌చేశారని, వారందరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, లగ్గోని శ్రీధర్‌గౌడ్, లోటస్‌ల్యాప్ స్కూల్ డైరెక్టర్ మంజులారెడ్డి, ఎస్సీరైట్స్ ప్రొటెక్షన్ కమిటి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగం శివశంకర్, సామాజిక సేవకురాలు చేపూరి సునీత, సిద్దార్థ కుమార్, సుజాత రామక్రిష్ణ, కాజా శ్రీనివాస్, కట్ట బాలరాజ్, మేకల సత్యనారాయణ, బొగ్గు సురేష్, సూర్యనారాయణ, చేపూరి రాజు, నాగమణిరెడ్డి, శ్రీనివాస్, డాక్టర్ శూలపాణి, కొలిశెట్టి సంజయ్‌కుమార్, రమేష్ నాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, కృష్ణ,అర్జున్‌రావు, సందీప్, ప్రవీణ్‌కుమార్, గంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి నగర్ లో స్విమ్మింగ్ పూల్ ప్రారంభం





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ దీపావళి నగర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆక్వా మెరిన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ ను ఆదివారం బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులు బిసి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , గోకుల్ సరోజ ,స్రవంతి, కవిత లి కలిసి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఓబీసీ రౌండ్ టేబుల్ కార్యక్రమం పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి శ్రామిక్ నగర్ కాలనీ లోని ఈడెన్ హై స్కూల్ లో ఆదివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తిలకించారు. ఈ సందర్భం గా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్ ను ఆమె పరిశీలించి, విద్యార్థులను వివరా లను అడిగి తెలుసుకుని, వారి మేధో సంపత్తి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ గౌసుద్దీన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు 7 వ వార్షికోత్సవం...



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ ః శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు 7వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ అధినేత పాలపర్తి సంధ్యారాణి(జర్నలిస్టు) సాంస్కృతిక పాత్రికేయులకు,మహిళా దినోత్సవం సందర్భంగా పలు రంగాలకు చెందిన మహిళాప్రతిభావంతులను సత్కరించారు. హైమావతి పర్యావరణం, డి.కావ్యరెడ్డి ఫ్యాషన్ డిజైనర్, స్వరకళ్యాణి గాయని, రాజరాజేశ్వరి సంగీతం, రాధికశ్రీనివాస్ కూచిపూడి నృత్యగురువులను సత్కరించి శ్రీధాత్రి పురస్కారాలను ప్రదానం చేసారు. వెంకట్, టీకేచారి, సుధీర్‌రెడ్డి, చంద్రంగౌడ్,సుధాకర్ ,పరుశురాం, రమేశ్, సతీశ్, అఖిలేష్, బాలకృష్ణ, ముడుంబై శ్రీనివాస్,శ్రీనివాస్ లను సత్కరించారు. లంక లక్ష్మీనారాయణ యువకలావాహిని, పదశ్రీ ఉమామహేశ్వరి, జీవీఆర్ ఫౌండేషన్ గుదిబండి వెంకటరెడ్డి, మానస రఘుశ్రీ మిమిక్రీ ఆర్టిస్టు బుర్రా మోహన కృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. పురస్కార గ్రహీతలను అభినందించారు.ఈ కార్యక్రమం డా.కేవీరమణాచారి క్యాంపు కార్యాలయం 'మాసబ్ ట్యాంక్)లో జరిగింది.



పుస్తకావిష్కరణ: మౌనశ్రీ మల్లిక్ కవిత్వం – మంటల స్నానం పుస్కావిష్కరణ సభ రవీంద్ర భారతిలో జరిగింది.డాక్టర్ ఎన్ .గోపీ బీ సుద్దాల అశోక్ తేజా సాహిత్య ప్రకాష్‌బీ దాస్యం సేనాధిపతీ బీ బైసా – అతిథులుగా పాల్గొన్నారు.:ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్

# బాధితుడికి పరామర్శ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సీనియర్ నాయకుడు, మనసురాబాద్ డివిజన్ వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు కేకేఎల్ గౌడ్ ను స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆదివారం కామినేని ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని, ఆరోగ్య విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆస్పత్రి వైద్యులను కలిసి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట స్థానిక లీడర్లు ఉన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఆర్ నగర్ పెట్రోలింగ్ వాహనం ఆదివారం విధి నిర్వహణలో ఉండగా సుందర్ నగర్ ఫుట్ పాత్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి చనిపోయినట్లు సమాచారం అందింది.ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది పరిశీలించి చూడగా ఆ వ్యక్తి మరణించినట్లు నిర్ధారణ అయ్యింది.సుమారు 55-60 సంవత్సరాల వయసు ఉంటుందని,తెలుగు రంగు ఫుల్ షర్ట్,గ్రే కలర్ ప్యాంటు వేసుకున్నాడని పోలీసులు పేర్కొన్నారు.చుట్టు పక్కల విచారించినా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఆర్ నగర్ పోలీసులు వెల్లడించారు.సమాచారం తెలిసిన వారు తమ పోలీసు స్టేషనులో గానీ, ఫోన్ నెంబరు 8712661077 లో గానీ తెలియజేయాలని కోరారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

- ప్రజాక్షేత్రంలోని ముఖ్యమంత్రి కుటుంబంలోని మహిళలను దూషించడం స్వేచ్ఛ కిందికి రాదు
- సోషల్ మీడియాలో బూతు భాష నియంత్రణకు పూనుకోవాలి
- సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ నేత చాడ పిలుపు
- "సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం
- రేవతి అరెస్టును ఎడిటర్ గిల్డ్స్ ఎలా ఖండిస్తుంది? జస్టిస్ సుదర్శన్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇటీవల మహిళా జర్నలిస్టు రేవతి అరెస్టును ఎడిటర్ గిల్డ్స్ ఎలా ఖండిస్తుందని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. ఆమె పెట్టి కంటెంట్‌ను పరిశీలించారా, మీడియాలో అలాంటి భాష వాడొచ్చా అని ప్రశ్నించారు. ప్రజాక్షేత్రంలో లేని ముఖ్యమంత్రి కుటుంబంలోని మహిళలను బండబూతులు తిట్టడం స్వేచ్ఛ కిందికి రాదన్నారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో 'సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా..?' అనే అంశంపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. టీయూజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఎం రహమాన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సోషల్ మీడియాలో జరుగుతున్న అభ్యంతరకర అంశాలపై విస్తృతంగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ ఉండాలని అన్నారు. భావ ప్రకటనకు మాత్రమే స్వేచ్ఛ ఉంది తప్ప బూతుకు స్వేచ్ఛ లేదన్నారు. భిన్నంగా ఆలోచించేవారికి స్వేచ్ఛ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అసభ్యంగా మాట్లాడటం ఏ సంస్కృతిలోనూ లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి పరిస్థితి చూడలేదన్నారు. కాబట్టి స్వేచ్ఛను ప్రభుత్వాల చేతిలో పెట్టకుండా స్వీయ నియంత్రణలో ఉంచుకోవాలని, బూతు భాషా ప్రయోగం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మీడియాకు స్వేచ్ఛ ఉండాలిగానీ అది పరాకాష్టకు చేరి పరుష పదజాలాలకు దారితీయరాదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల ద్వారా సమాజానికి ఉపయుక్తమయ్యే అంశాలు కూడా ఉన్నాయని, అయితే కొందరి వల్ల అది పక్కదారి పట్టి మీడియా విలువలను దిగజారుస్తోందని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. విమర్శలు చేయడం తప్పుకాదుగానీ వ్యక్తిగత వ్యవహారాలను దూషించడం సరికాదన్నారు. జర్నలిజం అంటేనే ప్రశ్నించడం అని, అయితే జడ్జిమెంట్ మాత్రం ఇవ్వరాదని తెలిపారు. ఆర్టికల్ 19 వాక్ స్వాతంత్ర్యపు హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుందన్నారు. ప్రధానంగా సిద్ధాంతాలను మాత్రమే విమర్శించాలి, విశ్లేషించాలని, ఒకరి ప్రతిష్టను దిగజార్చేలా నియంత్రణను కోల్పోరాదని అన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలన్నారు. అందుకు మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. సోషల్ మీడియాను సరిగ్గా వాడకుంటే చివరకు మనకే ఇబ్బందులొస్తాయని హెచ్చరించారు. మీడియాలో స్వీయ నియంత్రణ, భాషా నియంత్రణ అవసరమని నొక్కిచెప్పారు. ఒకవేళ ప్రజలు ఆవేశంలో మాట్లాడినా వాటిని ఎడిట్ చేసి పోస్టింగ్ చేయాలని సూచించారు. సీపీఐ మాజీ శాసన సభా పక్షనేత చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కువగా ఫేక్ న్యూస్ వేగంగా వ్యాపిస్తోందని, రాజకీయ నాయకుల నోళ్లనుంచి కూడా బూతుపురాణం వస్తోందని అన్నారు. నాగరిక సమాజంలో అనాగరిక భాష ఏంటని ప్రశ్నించారు. ఉన్మాదం ఎందుకు పెరుగుతోందనే చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

టిశాట్ సీఈఓ బి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని, మైకులు పెట్టి మాట్లాడిస్తే వారు జర్నలిస్టులవుతారా అని ప్రశ్నించారు. కొన్ని శక్తులు వెనుక ఉండి నడిపిస్తున్నట్టు ఆరోపించారు. అధికారం కోల్పోయినవారు విచక్షణ కోల్పోయి వ్యవహరిస్తున్నారని, అంతపెద్ద తెలంగాణ ఉద్యమంలోనూ ఏనాడూ మహిళలను తిట్టిన సందర్భాల్లేవని చెప్పారు. అభిప్రాయాలను తెలుసుకునే వేదికగా సోషల్ మీడియా ఉండాలే తప్ప అడ్డగోలుగా మాట్లాడటం కోసం కాదని హితవుపలికారు. జర్నలిస్టు రఘు మాట్లాడుతూ.. మీడియాలో కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు అమ్ముడుపోతున్నాయని ఆరోపించారు. దీనివల్ల వాస్తవాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు కూడా చెడుగా ముద్రించబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండురోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి కూడా జర్నలిస్టులనుద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేశారని, అయితే ఓ పార్టీ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో దాడి జరుగుతున్నట్టుగా ఆయన మాట్లాడాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్, పీఓడబ్ల్యూ సంధ్య, మహిళా జర్నలిస్టు తులసీచంద్, కరుణాకర్ దేశాయ్, సొగరాబేగం, సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్, జర్నలిస్ట్ యూనియన్ కన్వీనర్ రమణ, టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, రఫీ, ప్రకాశ్, టీయూజేఎస్ ఉపాధ్యక్షులు పసునూరి రవీందర్, టి రమేష్‌బాబు సహా వివిధ సంస్థలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నాణ్యమైన రుచులతోనే మనుగడ

## ప్రముఖ సినీ నటి అనన్య నాగల్ల



హయత్ నగర్ మేజర్ న్యూస్ :చింతల్ మెయిన్ రోడ్, వనస్థలిపురంలోని రాఘవేంద్ర హొటల్ పక్కన లో''''స్వీట్ వన్ స్వీట్ హౌస్ " ప్రారంభం. భోజన ప్రియులకు రుచిక రమైన స్వీట్లు అందజేసినప్పుడే షాపు మనుగడ సాగిస్తాయని ప్రముఖ సినీనటి అనన్య నాగల్ల అన్నారు. ఆదివారం సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన "స్వీట్ వన్ స్వీట్ హౌస్" సాంప్రదాయ రుచులు ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై స్వీట్ హౌస్ ఎండి.ఎన్.శంకర్ నారాయణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన తీపి తినుబండారాలను అందించాలని షాపు నిర్వాహకులకు సూచించారు. స్వీట్ హౌస్ ఎండి. ఎన్.శంకర్ నారాయణ మాట్లాడుతూ నగరంలోని వనస్థలిపురంలో మొదటి బ్రాంచ్ చింతల్ ప్రధాన రహదారి వద్ద రెండో బ్రాంచి ప్రారంభించామని అన్నారు. కస్టమర్ దేవుళ్లకు రుచి,శుచి తో తినుబండారాలను అందజేస్తూ మెరుగైన సేవలను అందజేస్తామని తెలిపారు. సుమారు 50 పైగా స్వీట్లను స్వయంగా తయారుచేసి అమ్మడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం.గౌరీశ్, మిత్రులు ఆర్.వాసు,భాను ప్రసాద్ జె ఉపేందర్, పాల్గొన్నారు,

# రచన, సేవ, సైన్స్ ,సినిమారంగంలో బహుముఖ ప్రజ్ఞ చూపుతున్న శ్రీనివాసరాజు!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః రచన, సేవ, సైన్స్ ,సినిమారంగంలో బహుముఖ ప్రజ్ఞ చూపుతున్నారు శ్రీనివాసరాజు! రైతులకు సేంద్రీయ ఎరువుల పట్ల అవగాహన కల్పిస్తున్నారు డి.శ్రీనివాసరాజు!. డి.శ్రీనివాసరాజు శ్రీబయోకెమ్‌సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. సేంద్రీయ ఎరువులు పురుగుమందులు తయారు చేయడం వీరి ప్రత్యేకత. 2008 నుండి రైతులకు అవగాహన కల్పించే సేవలో ఉన్నారు డి.శ్రీనివాసరాజు. ఎరువులు,పురుగుమందుల మీద అవగాహన కల్పిస్తూ రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ సాధ్యమైనంతగా సేంద్రీయ వ్యవసాయంవైపు రైతులను మళ్ళిస్తున్నారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అధిక దిగుబడి సాధించేలా ప్రోత్సహిస్తున్నారు. తెలుగు టెలివిజన్ రచయితల సంఘంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా పనిచేస్తున్నారు. రచనా వ్యాసాంగం చాలా ఇష్టం.సమాజసేవ చేస్తూ రచయితలను ప్రోత్సహిస్తున్నారు డి.శ్రీనివాసరాజు. మౌనశ్రీ మల్లిక్ రాసిన 'మంటల స్నానం'కవిత్వం పుస్తకాన్ని మౌనశ్రీ తన మిత్రుడైన డి.శ్రీనివాసరాజుకు అంకితమివ్వడం విశేషంగా చెప్పవచ్చు. తనకు ఈ పుస్తకాన్ని అంకితమివ్వడం పట్ల డి.శ్రీనివాసరాజు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. మౌనశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు. స్వతహాగా నేర్చుకున్న సైన్స్ పరిజ్ఞానం, స్వభావంలో ఉన్న సమాజసేవ, రచన..సినిమాల పట్ల ఆసక్తి డి.శ్రీనివాసరాజు బహుముఖ ప్రజ్ఞ చూపుతున్నారు. అందరివాడిలా స్నేహశీలత ప్రదర్శిస్తున్నారు శ్రీనివాసరాజు!

# జగదీశ్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**- స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు నిరసనగా జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులు**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గత రెండు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఆ నాయకుల వైఖరిలో ఎలాంటి మార్పు రావడం లేదని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. చందానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి దళిత నేతను ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేసిన వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మిరియాల ప్రీతం,కటికె రాజు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్,డిసిసి నాయకులు విజయభాస్కర్ రెడ్డి,సురేష్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,జహంగీర్, సుధాకర్, సంగారెడ్డి, కృష్ణ యాదవ్,ప్రేమ,ఓబీసీ నాయకులు కిషన్,జవీద్, భరత్,దుర్గేష్,సోషల్ మీడియా కన్వీనర్లు శ్రీహరి గౌడ్,కవిరాజ్,చందానగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, నర్సింగ్ రావు,సాయి కిషోర్,మైనారిటీ నాయకులు ఆయాజ్ ఖాన్, జవీద్, దస్తగిరి, ఇంతియాజ్,వెంకట్ నారాయణ,హనీఫ్,మౌలానా,సదీక్,కృష్ణ,మహిళలు తన్వీర్, ప్రియదర్శిని, పర్వీన్,జయ,దుర్గ,శాంత,అజ్మిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు అహంకార ధోరణికి నిదర్శనం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



చందానగర్,మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా, అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని పేర్కొంటూ మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ చౌరస్తా లో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ%ూ% బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా,అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారన్నారు. అందుకనే ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జాకీర్ హుస్సేన్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, మహిళా నాయకురాలు, రాణి,ఉమ, కృష్ణ, మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ నాయక్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు రాజు గౌడ్,శివ విజయ్, గోల్కొండ రాజు,పాండు, వంశి, అవినాష్, తౌసిప్ తదితరులు పాల్గొన్నారు.



# అవగాహన లే కుండా ప్రచారార్భాటం కోసమే కన్వీనియన్స్ డీడ్‌లు

## 118 జి.వో సమస్యకు కాంగ్రెస్ పార్టీతోనే శాశ్వత పరిష్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజీ.వో నెంబర్ 118 పేరిట ఇచ్చిన కన్వీనియన్స్ డీడ్‌ల విషయంలో కనీస అవగాహన లేకుండా సమస్య పరిష్కారం అయిందంటు కాలనీల వాసులను ఎమ్యెల్యేల దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మోసం చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మోసం చేసిన విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకు సమావేశాల పేరుతో తానే చేస్తాను ఎవరు చేయరని చెప్పడం హేయమైన చర్య అన్నారు. వనస్థలిపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటి డైరెక్టర్లు పాశం అశోక్‌గౌడ్, సత్యనారాయణ, వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మ యాదవ్, చెన్నగోని రవీందర్‌గౌడ్, వేణుగోపాల్ యాదవ్‌లు మాట్లాడుతూ కన్వీనియన్స్ డీడ్ ల వల్ల తమ భవనాలకు విలువ లేకుండా పోయిందని, మాకు కన్వీనియన్స్ డీడ్‌లు వద్దు అని కాలనీ వాసులందరూ ముక్తకంఠంతో కోరుతుంటే ఎమ్మెల్యే మాత్రం వాటినే ఇప్పిస్తానంటు ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ఆరు నెలల్లో రిజర్వేషన్ల సమస్య పరిష్కరిస్తామని లేక పోతే రాజీనామా చేస్తానంటూ గెలిపించిన ప్రజలకు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆరేండ్లు గడిచినా ఇంకా జి.ఓ నెం. 118 రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరిస్తానంటు మాట్లాడడం సిగ్గు చేటని విమర్శించారు. నేనాచేస్తా నేనే చేస్తా అంటు ప్రజలను ఎన్ని సార్లు మోసం చేస్తారని వారు ప్రశ్నించారు. ప్రజాధనంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్కులలో కాలనీల వాసులు సాఫీగా వాకింగ్ చేస్తు వినియోగించుకుంటుంటే అభివృద్ధి చేసిన పార్కులను తాళాలు వేశారు ప్రారంభిస్తలేరు అనడం భావ్యం కాదన్నారు. ప్రారంభం ముఖ్యం కాదు ప్రజలకు వినియోగంలో ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పసుపులేటి సాయినికేష్, శశిధర్‌రెడ్డి, సూర్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు శ్రీ శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ లో తెలంగాణ ఒడిశా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను హాస్పిటల్ చైర్మన్ రాంచందర్ , డాక్టర్ రవిశంకర్ తో కలసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ఒడిశా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలిస్టిక్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. హైదరాబాద్ లో నివసిస్తున్న ఒడిశా రాష్ట్ర ప్రజలకు ఈ మెగా మెడికల్ క్యాంప్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. నిష్ణాతులైన ఒడిశా డాక్టర్ల బృందం అన్ని రకాల ఉచిత పరీక్షలు నిర్వహించారన్నారు. ఒడిశా కార్మికులకు, ప్రజాలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని చెప్పారు. ఒడిశా ప్రజలకు బాషా ఇబ్బంది లేకుండా ఒడిశా డాక్టర్ల పర్యవేక్షణ లో హెల్త్ క్యాంప్ లు నిర్వహించడం అభినందనీయమన్నారు

ఈ చక్కటి సదావకాశం ను ఒడిశా ప్రజలతో పాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. పరిసర ప్రాంతాల్లో మధ్యతరగతి , పేద ప్రజలు ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఇక్కడి ప్రాంత ప్రజలకు



దోహదపడుతుంది తెలియచేసారు.మానవతా దృక్పతం తో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం గొప్ప విషయం అని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒడిశా డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ నిహార్ , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అనురాధ పాండా, సెక్రటరీ డాక్టర్ కలిల్, డాక్టర్ సునీల్ స్వైన్ నాయకులు దామోదర్ రెడ్డి, ఎండి ఇబ్రహీం, అష్రాఫ్ , వైద్య సిబ్బంది సునీత , కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ చౌరస్తాలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



కాప్రా (మేజర్ న్యూస్) మార్చి 16 :తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు ఏకవచనంతో దూషించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆదివారం ఈసీఐఎల్ చౌరస్తాలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చర్లపల్లి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావును వ్యక్తిగత దూషణలకు పాల్పడిన జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ విధించడం సమంజసమేనని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి వైఖరి మొగుడిని కొట్టి మొగుసాలకు ఎక్కినట్లు ఉందని అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ ను ఏకవచనంతో దూషించడమే కాకుండా ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు బయటకు వచ్చి ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొజ్జ రాఘవరెడ్డి, కె. సీతారాం రెడ్డి,చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ది నాగరాజు గుప్తా, ఆల్లూరయ్య, పత్తి కుమార్, కాసుల పోశయ్య గౌడ్, మొసలి శ్రీనివాస్ రెడ్డి, పడమటి మల్లారెడ్డి, గోపాల్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, ముదిగొండ లింగస్వామి, నాగశేషు, జి. సత్యనారాయణ, కిషోర్, కరీమ్, బాజీ భాష, నరసింహా, అరుణ్, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది.. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగిస్తున్నారని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్ అసెంబ్లీలో ప్రజల తరఫున ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ నీ వ్యతిరేకిస్తూ వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ వద్ద బిఆర్ఎస్ నాయకులు, మాధవరం రంగారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసే నిరసనలకు పోలీసులు అనుమతిస్తున్నారని అన్నారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు



దిష్టిబొమ్మలు దగ్ధం చేయించారని ఆరోపించారు. శాంతియుతంగా బిఆర్ఎస్ చేపట్టిన నిరసనని పోలీసులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇదే ధోరణిలో కొనసాగిస్తే ప్రజలే బుద్ధి చెప్తాతారని మండిపడ్డారు. అనంతరం రవీంద్ర భారతిలో ఉపాధ్యాయుల నియామక పత్రంలో ఉపాధ్యాయుల ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యల, మాజీ మంత్రి శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసినందుకు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గౌట్టిముక్కల పెద్ద భాస్కర్ , మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఇఫ్తార్ వేడుకలు

**- బాబా ఫసియుద్దీన్**



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయం సాహెర్ సాయంత్రం ఇఫ్తార్ వేడుకలను సామూహికంగా నిర్వహిస్తున్న సందర్భంలో పాల్గొంటున్న వారిలో స్నేహబహం పెంపొందడం తో పాటు ఇఫ్తార్ వేడుకలు మతసామరస్యానికి ప్రతిగా నిలుస్తున్నాయని బోరబండ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బాబా ఫసియుద్దీన్ ఆనందం వ్యక్తం చేశారు. బోరబండ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల అష్రఫ్ మరియు సిరాజ్ ఆదివారం సాయంత్రం బోరబండ సైట్ 2 లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బాబా ఫసియుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక ప్రజలతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో జావిద్, అప్సర్, శివకుమార్ గుప్తా, సంతోష్, వసీం తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ దంపతులకు ఆత్మీయ సన్మానం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఈస్ట్ సుధానగర్ లో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసినందుకు కృత జ్ఞతగా ఆదివారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ దంపతులను పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ యాదగిరి మాట్లాడుతూ..తమ కాలనీలో గత 20 సంవ త్సరాలుగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమా లు జరగ లేదని, తాము పలుమార్లు అప్పటి ప్రజాప్రతినిధుల ఇళ్ల చుట్టూ తిరిగినా కనీసం వాళ్ళ దర్శన భాగ్యం కూడా లభించేది కాదని తెలిపారు. బీజేపీ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ గెలిచాక ఆమె నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీలలో పర్యటిం చి స్థానికులు చెప్పిన సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారం కోసం నిధుల నిమిత్తం సంబంధిత అధికారుల చుట్టూ తిరిగి అభివృద్ధి పనులు చేయిస్తున్నారని ఆయన వివరించారు. కార్పొరేటర్ సునీత యాదవ్ చొరవ, కృషి మూలంగానే తమ కాలనీలో డ్రైనేజీలు, రోడ్లు పనులు పూర్తి అయ్యాయని కార్పొరేటర్ కు తమ కాలనీ వాసులు అందరం రుణపడి ఉంటామన్నా రు. ఇదే విధంగా ఆమె ప్రజలకు సేవ చేస్తూ ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలోనే ఉండాలని కాలనీవాసులు సూచించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లా డుతూ..మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. కాలనీలో ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరి స్తానని తెలిపారు. తనకు ఆత్మీయ సన్మానం చేసిన కాలనీ వాసులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ సంపత్ కుమార్, శ్రీనివాస్, రాజయ్య, ఆశోక్, జగధీశ్వర్ రావు,భిక్షపతి,కృష్ణ కుమా ర్, శ్రవణ్ కుమార్, సిరాజుద్ధీన్, ప్రశాంత్, రామానుజం, యాదగిరి, నరేంద్ర, వెంకటేష్, నవీన్, భారతి, విజయలక్ష్మి,నిత్య, స్వాతి, శాంతి,రజనీబాయి, అంజలి, నర్సమ్మ , భూలక్ష్మి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని అనంత సరస్వతి నగర్ కాలనీలోని జ్ఞాన సరస్వతి దేవాలయం లో బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతు న్నాయి. ఆదివారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ హజరై ప్రత్యేక పూజా కార్య క్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రవీం దర్ రెడ్డి, ఆలయ చైర్మన్ హరీష్, సిక్క ప్రభాక ర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోరి సత్యమూర్తి, బాబు, కిషోర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

బిజెఆర్ నగర్ లో...ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో మజీద్ వారు మసీద్ దగ్గర ఏర్పాటు చేసిన ఈ ఉమర్ డయాగ్నస్టిక్ సెంటర్ ను కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నోరి సత్యమూర్తి, బాబు, మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ వాజిద్ అలీ, సాదుల్లా, హుస్సేన్, మహమ్మద్ రఫీ, ఎండి అస్లాం, ఎండి నజీర్ నయుముద్దీన్, అబ్దుల్ లతీఫ్, ఎండి అక్తర్, గౌస్, మెహబూబ్, శ్రీనివాస్ గౌడ్, రాహుల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

న్యూ శ్రీనగర్ కాలనీలో...ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని న్యూ శ్రీనగర్ కాలనీలో యునైటెడ్ యూత్ రివైవల్ మినిస్ట్రీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన





ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా బీపీ షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందు లు పంపిణీ చేశామని నిర్వాహకులు తెలిపా రు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బక్క ఏలియా, నాయకులు బాబు, కిషోర్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాన్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు




బంజారాహిల్స్,మేజర్ న్యూస్: చిట్టిపొట్టి డ్రెస్సులేసుకున్న చిన్నారుల నృత్యాలు... విద్యార్థుల ఆటపాటలతో ఫిలింనగర్ స్వాన్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఫిలింనగర్‌లో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు తమ నృత్యాలు, ఆట, పాటలతో ఉర్రూతలూగించారు. ప్రత్యేకంగా డ్రగ్స్ తీసుకొవద్దంటూ, డ్రగ్స్, మత్తు పదార్థాలు వినియోగించడం వల్ల వచ్చే దుష్పరిణామాలపై విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ హరిప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వాసు, చైర్మన్ రాందాసు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ నగర్ మున్నూరు కాపు సంఘం ప్రమాణస్వీకారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:శ్రీకృష్ణ నగర్ మున్నూరు కాపు సంఘం ప్రమాణస్వీకారం ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ నగర్ సంఘ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమం లో నూతన చైర్మన్ మామిడాల రాజు, అధ్యక్షులు బుడుగు రవీందర్, ఉపాధ్యక్షులు వాసాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అమృత సత్యం, కోశాధికారి భక్తుల సురేష్, ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మాజీ కమిటీ సభ్యులు మాజీ చైర్మన్, మాజీ అధ్యక్షులు కోళ్ల శివకుమార్, పెరిక రవీందర్ పాల్గొన్నారు. సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన కమిటీ పేర్కొంది.

# 98వ పద్మశాలి మెగా ఉచిత వివాహ పరిచయ వేదిక

### - ఈనెల 19న సికింద్రాబాద్, హరిహర కళాభవన్ - వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ రజతోత్సవ మహోత్సవం సందర్భంగా 98వ మెగా ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహించబోతున్నట్లు పద్మశాలి ఫౌండేషన్ చైర్మన్ గజం నర్సింగరావు నేత వెల్లడించారు. ఆదివారం హైదర్గూడా, ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు సంగి శెట్టి శ్రీనివాస్, గుంటి మోహన్ రావు లతో కలిసి చైర్మన్ మాట్లాడారు. కడియాల లక్ష్మీనారాయణ ఈ ఫౌండేషన్ ను స్థాపించి 25 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది రజితోత్సవ మహోత్సవం జరుపుతున్నామని అన్నారు. తమ ప్రస్థానంలో ఇప్పటివరకు 97 ఉచిత వివాహ పరిచయ వేదికలు నిర్వహించామని అన్నారు. త్వరలో 100 ఉచిత వివాహ పరిచయ వేదికలు పూర్తిచేసి గిన్నిస్ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డును సాధించాలని తమ ముఖ్య ఉద్దేశం గా చెప్పారు. ప్రస్తుతం 98వ మెగా ఉచిత వివాహ పరిచయ వేదికను ఈనెల 19న బుధవారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ ప్రాంగణంలో జరిగే ఈ మెగా ఉచిత వివాహ పరిచయ వేదికకు పద్మశాలి బంధువులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మైలురాయి వేడుకలో 25 మంది ఆదర్శ దంపతులకు జ్ఞాపిక శాలువాతో రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై సత్కరిస్తారని పేర్కొన్నారు. వీరితోపాటు రాష్ట్ర మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు, ఐఏఎస్ అధికారులు అతిథులుగా హాజరుకానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రజతోత్సవ మహోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :లక్ష్మీ గార్డెన్స్ లో జరిగిన చంపాపేట్ డివిజన్ మహిళా నాయకురాలు విజయలక్ష్మి కూతురు వివాహానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి , లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో నాయకులు గోపాల్ ముదిరాజ్ , గోకుల్ సరోజ ,ఊరుకొండ రమాదేవి, రాధిక, విజిత ,రజిని ,లక్ష్మీ ,పుష్ప ,సరిత, భాగ్య ,ప్యారి బహన్, అలివేలు ,కవిత, శన్ను ,అంబిక లు పాల్గొన్నారు.

# గ్లకోమా అవగాహన పెంపు కోసం ముందడుగు - వీసీ సజ్జనార్

### - గ్లకోమా అవగాహన నడకకు జెండా ఊపిన టీఎస్ ఆర్టీసీ ఎండీ

బంజారాహిల్స్,మేజర్ న్యూస్: గ్లకోమాపై అవగాహన పెంపు కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ కీలక ప్రకటన చేశారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో బంజారా హిల్స్‌లో నిర్వహించిన గ్లకోమా అవగాహన నడకకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ నడక ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కల్లం అంజిరెడ్డి ప్రాంగణం నుంచి ప్రారంభమై, జూబ్లీ హిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ గ్లకోమా ప్రాధాన్యతపై అవగాహన కలిగి ఉండటం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్లకోమా కారణంగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అంధత్వానికి గురవుతుండటాన్ని గుర్తించి, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ చేపడుతున్న ఈ చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

కంటి సంరక్షణలో అవగాహన పెంపు కీలకం

ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ గ్లకోమా నిపుణులు, సినీ ప్రముఖులు, వైద్య నిపుణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్లకోమా అనర్థాల గురించి విస్తృత చర్చ జరిగింది. గ్లకోమా ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా దీన్ని నివారించవచ్చని నిపుణులు స్పష్టం చేశారు.

ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ గ్లకోమా విభాగాధిపతి డాక్టర్ శిరిషా సెంథిల్ మాట్లాడుతూ, గ్లకోమా వల్ల కంటి చూపు క్రమంగా తగ్గి పూర్తిగా అంధత్వానికి దారితీస్తుందని హెచ్చరించారు. 40 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు తప్పక చేయించుకోవాలని సూచించారు.

### - దాదాపు 600 మంది పాల్గొన్న గ్లకోమా అవగాహన కార్యక్రమం




"గ్లకోమా %–% నిశ్శబ్ద చూపు దొంగ"

గ్లకోమాను "నిశ్శబ్ద చూపు దొంగ"గా పిలుస్తారని, దీని ప్రారంభ దశల్లో లక్షణాలు కనిపించవని, ఒకసారి చూపు కోల్పోయిన తర్వాత తిరిగి పొందడం అసాధ్యమని వైద్యులు తెలిపారు. క్రమబద్ధమైన కంటి పరీక్షల ద్వారా దీన్ని సమర్థవంతంగా నివారించవచ్చని నిపుణులు సూచించారు.

గ్లకోమా పై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

## ఉస్మానియాలో ఉద్యమాల పై ఉక్కుపాదం మోపుతున్న వి సి నిర్ణయం అప్రజా స్వామికం - డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు.



హైదరాబాద్ / మేజర్ న్యూస్: ఉమ్మడి తెలుగు రాష్ట్ర పాలకులు, ఉస్మానియా వీ.సిలు విద్యార్థి ఉద్యమాలను అడ్డుకోలేదని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు, పబ్బతి శ్రీకృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు.గతంలో మాట్లాడే స్వేచ్ఛ, హక్కులు, ప్రజల పక్షాన కొట్లాడుతున్న విద్యార్థులు, నాయకుల గొంతులు నొక్క లేదని గుర్తు చేశారు ఆదివారం రెడ్ హిల్స్ లొ పబ్బతి మాట్లాడుతూ, దళిత సామజిక వర్గానికి చెందిన ఓయూ, వి సి, విశ్వ విద్యాలయం లో ఎలాంటి సామజిక ఉద్యమాలు చేయకూడదని,ఎలాంటి నినాదాలు ఇవ్వొద్దని ఆదేశాలు జారీ చేయడం బాధాకరమని, పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. వీసి విరుద్ధమైన తన వైఖరి మార్చుకోవాలని, శ్రీకృష్ణ కోరారు.

## దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిపై అవగాహన కోసం..హార్లే డేవిడ్‌సన్ బైకర్స్ ర్యాలీ నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వరల్డ్ కిడ్నీ డే పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్స్, హార్లే డేవిడ్సన్ బైకర్స్ కలిసి కిడ్నీ వ్యాధుల పై అవగాహన పెంచడం కోసం ఆదివారంహైదరాబాద్ హైటెక్ సిటీలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ విచ్చేసి జెండా ఊపి రైడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ,వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, హార్లే ఓనర్స్ గ్రూప్, బంజారా చాప్టర్ సభ్యుల భాగ స్వామ్యంతో కలిసి కిడ్నీ వ్యాధులపై అవగాహన పెంచేందుకు, ప్రజల్లో కిడ్నీ ఆరోగ్యంపై చైతన్యం కలిగించడానికి నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో డబ్బు కన్నా ఆరోగ్యం ఎంతో విలువైనదని అన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ నెఫ్రాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ కమల్ కిరణ్ మాట్లాడుతూ ,చాలా మందికి కాళ్లలో వాపు,నిరంతర అలసట చిన్న సమస్యలు గా కనిపిస్తాయి కానీ వాటి తీవ్రత దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నట్లు వెల్లడవుతున్నాయి. ఎక్కువ మంది ప్రజలకు ముందస్తు లక్షణాలు లేకపోవడం,మధుమేహం లేకున్నా మూత్రపిండాలు పని చేయడం ఆగిపోవడం సాధారణంగా కనిపిస్తోంది అన్నారు. భారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి వేగంగా విస్తరిస్తున్న ఆరోగ్య సమస్య,గత దశాబ్దం లో వేలాది మరణాలకు కారణమైన ఈ వ్యాధి, సికెడి అధికంగా ఉండడానికి ప్రధాన కారణాలు మధుమేహం, అధిక రక్తపోటు. రోగుల్లో 87% మందికి హైబీపీ ఉంది, 37.5% మందికి మధుమేహం ఉన్నవారిని గుర్తించినట్లు తెలిపారు.అదనంగా, ఇతర సమస్యలకి మందులు అధిక వినియోగం,డీహైడ్రేషన్ మూత్రపిండ ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెడుతున్నాయి. వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు కూడా పెరుగుదలకు కారణమవుతున్నాయి. ఎండలో ఎక్కువ సమయం పనిచేసే కార్మికులు నిర్జలీకరణ కు గురవడంతో కిడ్నీల పై ఒత్తిడి పెరిగి, ముదిరిన స్థాయిలో మూత్రపిండ వైఫల్యం కలుగుతోంది. ప్రపంచ మూత్రపిండ దినోత్సవం 2025 థీమ్ "మీ మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉన్నాయా, ముందస్తు పరీక్షలు చేయించుకోండి, ఆరోగ్యంగా ఉండండి"అనే సందేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు చెపుతున్నారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ,శరీరంలో రక్తంలో నిరంతరం ఎన్నో వ్యర్థాలు,విషతుల్యాలను కిడ్నీలు ఎప్పటికప్పుడు శుద్ధి చేస్తూ అవి ఎప్పటికప్పుడు బయటకు పోతేనే శరీరం ఆరోగ్యంగా మనం బ్రతకగలం. దీర్ఘకాల కిడ్నీజబ్బు చివరిదశలోకి చేరుకున్నాక మందులతో ఇక ఎలాంటి ప్రయోజనం లేదని భావించినప్పుడు డయాలిసిస్ లేదా కిడ్నీ మార్పిడే శరణ్యం, డయాలిసిస్‌తో చేసిన కూడా 50-60 శాతమే రక్తం శుద్ధి అవుతుంది. దీనికోసం వారానికి మూడు సార్లు ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుంది. ఇందుకు ఖర్చు ఎక్కువే అవుతుంది. ఇన్‌ఫెక్షన్ల ముప్పు పొంచి ఉంటుంది . దీంతో రోజువారీ జీవితం అస్తవ్యస్త మవుతుంది. అందుకే దాతలు అందుబాటులో ఉంటే ముందు కిడ్నీ మార్పిడి ఉత్తమమైందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ చీఫ్ అఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మహేష్ దెగ్లూర్కర్ మాట్లాడుతూ వరల్డ్ కిడ్నీ డే అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజారోగ్యాన్ని పెంపొందించేం దుకు కృషి చేస్తామని అన్నారు.ఈ ర్యాలీ ద్వారా ప్రజలను చైతన్యపరిచేందుకు మా ప్రయత్నం" అని అన్నారు.ఈ రైడ్ కిడ్నీ ఆరోగ్యం పై ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ మెడికవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ నుంచి నియోపోలీస్ మూవీ టవర్స్ మీదుగా క్రిమ కేఫ్ మోకిల, నుంచి తిరిగి మెడికవర్ హాస్పిటల్స్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# ఆహారం మాయజాలం...

**- కుళ్లిపోయిన మాంసాహారంతో వ్యాపారం -ప్రజల ఆరోగ్యంతో**

**చెలగాటమాడుతున్న హెూటల్లు నిఘా పెట్టని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు**





మేజర్ న్యూస్ ప్రతినిధి ఉప్పల్ జోన్: నోరూరించే రుచికర ఆహారం తిందామని హెూటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆశ్రయిస్తున్న ప్రజల ఆరోగ్య చెలగాటమాడుతూ వ్యాపారం నిర్వహిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు హెూటల్లు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు. ఉప్పల్ నియోజకవర్గం లోని పెద్ద పెద్ద హెూటల్ నుంచి చిన్న చిన్న హెూటల్లు రెస్టారెంట్ ఫాస్ట్ సెంటర్లు అందరూ ఒకటే బాటగా నాణ్యత లేని ఆహార పదార్థాలు వంటకాలు తయారుచేసి అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెరగటమాడుతున్నారు. మల్లాపూర్ నాచారం చిల్కానగర్ ఉప్పల్ ప్రాంతాలలో రోడ్ సైడ్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కుప్పలు తెప్పలుగా ఎక్కడపడితే అక్కడ పెట్టి నాణ్యత లేని ఆహార పదార్థాలు తయారు చేస్తూ అనారోగ్యంతో చెలగాటమాడుతున్నారు . శుభ్రతను గాలికి వదిలేసి ప్రధానంగా మాంసాహారం విక్రయాలను నిర్వహించి హెూటలు రెస్టారెంట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కొంతమంది యజమానులు లైవ్ లో మటన్ చీకులను స్వయంగా కొనుగోలు చేసి వాటిని తమ తమ హెూటల్ రెస్టారెంట్ విక్రయిస్తూ 80 శాతం నిబంధనలు పాతర వేసి వంటకాలు తయారు చేస్తూ భోజనం భోజన ప్రియులకు షాక్ ఇస్తున్నారు రంగు సాసులతో కలిపి వంటకాలు చూస్తూ వారి బిల్లు చెల్లించి వెళ్తున్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కల్తీ ఆహార విక్రయాలపై అటు జిహెచ్ఎంసి కానీ నిఘా పెట్టాల్సిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కానీ వీటి జోలికి వచ్చిన దాఖలాలే లేవు . చనిపోయిన రోగాల బారిన పడిన గొర్రె మేక మాంస విక్రయాలు భారీ ఎత్తున జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని ఆరోపలు సైతం వినపడుతున్నాయి. చనిపోయిన మేక కోడి మాంసాలను ఫ్రిజ్లో నిలువ నిలువ చేస్తూ ఆయా మటన్ చికెన్ లతోనే ఆహార వంటకాలు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి ఈ ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్లు . చిన్న చిన్న హెూటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రోడ్ సైడ్ వ్యాపారాలు సాగించేవారు ఆహార పదార్థాలకు తమదైన స్టైల్ లో పేర్లు పెట్టి భోజనం లేని ఆకర్షిస్తూ నాణ్యతలేని భోజనానికి సప్లై చేస్తూ ప్రజలు అనారోగ్య బారిన పడుతుంటే వీరు మాత్రం నాణ్యతలేని భోజనాన్ని పెట్టి జేబులు నింపుకుంటున్నారు. అసలే వేసవి కాలం రావడంతో రంగురంగులుగా కలర్లు సాసులతో ఫాస్ట్ ఫుడ్ తయారుచేసి సప్లై చేయడం వల్ల ఫాస్ట్ ఫుడ్ ప్రియులు అనారోగ్యపాలు పడుతున్నారని పలువురు వాపోతున్నారు. చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు ఫాస్ట్ ఫుడ్ మీద ఆకర్షణ పడేవిధంగా ఫాస్ట్ ఫుడ్ యజమాన్యాలు కలర్లను సాసులను తో ఆకర్షిణించే విధంగా చేయడం ద్వారా సాయంత్రం కాగానే ఫాస్ట్ ఫుడ్ లకు క్యూ కడుతున్నారు ప్రజలు. ఫాస్ట్ ఫుడ్ ఆహారం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నప్పటికీ వీరు చేసే మాయాజాలంతో ప్రజలు ఆకర్షితులై ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై నిఘా కొరవడంతోనే కుప్పలు తెప్పలుగా ఫస్ట్ ఫుడ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయని మరికొందరు ఆరోపిస్తున్నారు. నాచారం మల్లాపూర్ నాచారంఉప్పల్ ప్రాంతంలోనే దాదాపు 200 పైగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ ఉన్నాయంటే పరిస్థితి ఏమైపోయిందో ఎట్టా అర్థమవుతుంది. హెూటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో శుభ్రత నాణ్యత పరిశీలించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే వలనే వీళ్ళ ఆగడాలకు హద్దు అదుపు లేదంటూ మరికొందరు ఆరోపిస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి నాణ్యత లేని ఆహారం సప్లై హెూటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థుల్లో ఆత్మహత్యల నివారణకు పకడ్బందీ చర్యలు - గురుకులాల్లో ప్రత్యేక శిక్షణ

బంజారాహిల్స్,మేజర్ న్యూస్:విద్యార్థుల్లో ఆత్మహత్య ఆలోచనలు పెరుగుతుండడం పట్ల తెలంగాణ గురుకుల విద్యా సంస్థ (%ు+ూాెౌ=జు×ూ%) కార్యదర్శి డాక్టర్ వి. ఎస్. అలగు వర్షిణి ఆందోళన వ్యక్తం చేశారు. మెల్బోర్న్ యూనివర్సిటీ, %ీ×వీనూాచీూ% (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్) సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో పది మంది విద్యార్థుల్లో ఒకరికి ఆత్మహత్య ఆలోచనలు ఉన్నట్లు వెల్లడైంది. ఈ పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొనేందుకు గురుకుల ఉపాధ్యాయులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు %ీూా% మాస్టర్ ట్రైనర్ రఫీ నేతృత్వంలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ "మ్యాజిక్ ఆఫ్ ఛేంజ్" సంస్థ సహకారంతో మార్చి 17 నుంచి 20 వరకు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థలో జరుగనుంది. తొలి విడతలో 17, 18 తేదీల్లో 120 మంది ఉపాధ్యాయులకు, 19, 20 తేదీల్లో 118 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనున్నారు.

## కురెళ్లి సంతోష్ గౌడ్‌కు ఘన నివాళి



కాప్రా (మేజర్ న్యూస్) ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు కురెళ్లి సంతోష్ గౌడ్ పెద్దకర్మ ఆదివారం గాయత్రి నగర్ లోని ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, బంధు,మిత్రులు పెద్ద ఎత్తున హాజరై సంతోష్ గౌడ్ చిత్ర పటానికి నివాళు లర్పించారు.సంతోష్ గౌడ్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించు కోలేక పోతున్నామని పలువురు బంధు మిత్రులు కంటతడి పెట్టుకున్నారు. మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, బీ ఆర్ ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగశేషు, %ఙఖఔజీ-×జీఖ% రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విజయ్ కుమార్, సలహాదారుడు వి.జ్యోతిర్మయాచారి, జర్నలిస్టులు భిక్షపతి,రమేష్ యాదవ్, రాము, రమేష్ తదితులు పాల్గొన్నారు.

## అర్చక సేవా వైభవ రత్న అవార్డు ప్రధానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా పిఠాపురం శ్రీ రుక్మణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులకు హరిహర కళాభవన్ నందు సర్. సివి. రామన్ అకాడమి సేవా సాంస్కృతిక సంస్థ ద్వారా సభ్యుల ఆధ్వర్యంలో 33వ ఉగాది వార్షికోత్సవముల ప్రారంభం సందర్భంగా సువర్ణ ఘంటా కంకణ మరియు గోల్డ్ మెడల్ తో విజయ జనార్ధనాచార్యులను సత్కరించి అర్చక సేవ వైభవ రత్న బిరుదు ప్రధానం చేశారు. వేణుగోపాల స్వామి ఆలయం మరియు ఇతర దేవాలయాల అభివృద్ధి సమాజ సేవలకు గాను ఈ పురస్కారం లభించింది సంస్థ ప్రధాన కార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వరరావు సినీ నటులు కోట శంకర్రావు చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ భక్తులు కిరణ్ కుమార్ దంపతులు తిడా సూర్యనారాయణ కుమారులు పాల్గొన్నారు.

# ఎంత ఘోరం..?

**- ఆక్రమించిన టీ స్టాల్‌కు రోజుకు రూ.1500 అద్దెనా..?**

**- కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని బీఆర్ఎస్ నేత హెచ్చరిక**




హైదరాబాద్, మేజర్ న్యూస్ః నల్లకుంటలో ఫుట్ పాత్‌ను కబ్జా చేసిన సదరు వ్యక్తి టీ స్టాల్ పెట్టి రోజుకు రూ.1500 అద్దె వసూల్ చేయడం పట్ల జీహెచ్ఎంసీ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది జీహెచ్ఎంసీ సిబ్బంది మామూళ్ల మత్తులో ఉన్నారని, దీంతో ఆ ఇంటి యజమాని పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. ఈ ఘటన పై బీఆర్ఎస్ నేత జీవన్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. నల్లకుంటలో రైల్వే ట్రాక్ పక్క కమాన్ దగ్గర ఫుట్ పాత్ మీద టీ స్టాల్ పెట్టి కిరాయికి ఇచ్చాడు ఆ పక్కకు ఉన్న ఇంటి ఓనర్. అక్షరాల రోజుకు 1500 రూపాయలు అంటే నెలకు 45000 కిరాయి తీసుకుంటున్నాడు ఈ టీ స్టాల్ అతని దగ్గర ఎంత దారుణము. ఏదో ఒక రూ.200. 300 తీసుకుంటున్నాడు అంటే సరే పోనీలే పేదవాడు బతుకుతున్నాడు కదా అనుకుంటాం కానీ మరి ఇంత దారుణంగా దోచుకోవడము ఇంటి ఓనరు ఇది కరెక్ట్ కాదు ఏం చేస్తున్నారు జిహెచ్ఎంసి వాళ్లు ఫుట్పాట్ ఆక్రమించుకొని కిరాయికి ఇచ్చుకుంటే చోద్యం చూస్తున్నారా ఏది ఏమైనా కూడా ఆ ఫుట్పాత్ మీద ఉన్న టీ స్టాల్ డబ్బాను తీసివేయాలని చెప్పి అధికారులకు తెలియజేస్తున్నాము లేకపోతే కమిషనర్ కి కంప్లైంట్ ఇస్తామని జీవన్ గౌడ్ హెచ్చరించారు.

## సైన్స్ ఫెయిర్లతో విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి : ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి








మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పాఠశాలల్లో నిర్వహించే సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థులకు సైన్స్ పై మరింత ఆసక్తిని పెంచుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి

అన్నారు. ఆదివారం మౌలాలి శ్రామిక్ నగర్ లోని ఈడెన్ హై స్కూల్ లో కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్ ను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహించే

సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల లో దాగివున్న సృజనాత్మక తను, ఆలోచన శక్తిని వెలికి తీస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో ప్రపంచ దేశాలతో మన దేశం పోటీపడు తుందని, అందరూ బాగా చదువుకుని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, ఇబ్రహ్మీం, అమీను ద్దీన్, జోగు శ్రీనివాస్, వంశీ ముదిరాజ్, సాధిక్, నవాబ్,గాయత్రీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాంటేకార్ మహేష్, గాంధీ నగర్ ప్రెసిడెంట్ బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రామిక్ నగర్ కాలనీ సెక్రటరీ హమీద్, హరినాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రియాజ్ అహ్మద్ తో పాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత





హయత్ నగర్, మేజర్ న్యూస్: పక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్పేట్ నుండి మునగనూరు వెళ్లే దారిలో హయత్ నగర్ కి చెందిన పోలీస్ పెట్రోలింగ్ వాహనం పెట్రోలింగ్ చేస్తుండగా ఓ పాత గోడౌన్ ముందు లారీలో రేషన్ బియ్యాన్ని లోడ్ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు హయత్ నగర్ ఎస్సై వెంకట్ రెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. అప్పటికే లారీలో లోడ్ చేసిన సుమారు 30 టన్నుల రేషన్ బియ్యం లారీ డ్రైవర్ రేకుల శివకుమార్, ఆటో టు తిరుపతి ని పట్టుకున్నారు. పడగొట్టిన గోదాంలో సుమారు 7 టన్నుల వీడియోస్ రైస్ ఉండదు ఆ గోడౌన్ కి తాళం వేసి ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కార్మికులకు -ప్రభుత్వానికి వారధిగా ఉండే యూనియన్లను పునరుద్ధరించడంలో జాప్యం ఎందుకు?

**-విద్యుత్ బస్సుల నిర్వహణ బాధ్యత సంస్థ డ్రైవర్ల కే కల్పించాలి -ఔట్ సోర్సింగ్ నియామకాలు రద్దు చేయాలి**

**-కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి -మోటార్ వెహికల్ చట్టం ప్రకారం 8 గంటల పని దినాలను కొనసాగించాలి**

**-ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కార్మికులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నడుచుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే యూనియన్ లను పునరుద్ధరించడంలో ప్రభుత్వం జాప్యం చేయడంలో అంతర్యం గోచరించట్లేదని టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి సి ప్రధాన కార్యదర్శి కే రాజి రెడ్డి అన్నారు. ఆదివారం చెనిగచర్ల డిపో వద్ద ఈ శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులపై చూపిన వివక్షతను జీర్ణించుకోలేని సిబ్బంది ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయిన్నప్పటికీ ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టిన కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాన్ని ఇప్పటి వరకు అమలు చేయక పోవడాన్ని కార్మికులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వంపై ఒక్కరుపాయి ఖర్చు లేని కార్మిక సంఘాలను వెంటనే పునరుద్దరించాలని,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం పక్రియ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపాయింటెడ్ డే ప్రకటించి 2021వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఫిక్సేషన్ చేసి మాష్టర్ స్కేల్ అమలు చేయాలన్నారు..వేతన సవరణలో జాప్యం అవుతున్నందున ఐ ఆర్ ప్రకటించాలన్నారు. కారుణ్య నియామాకాల ద్వార రెగ్యులర్ ప్రాతిపాధికన ఉద్యోగాలు ఇవ్వాలని, కన్సాలిడేటెడ్ పై పనిచేస్తున్న అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు 2019 సమ్మె కాలంలో పెట్టిన పోలీస్ కేసులను ఎత్తివేయాలన్నారు. 2017 వేతన సవరణ కు సంబందిచి అలవెన్స్ లను పెంచాలి,వేతన సవరణ అరియర్స్ లెక్కలు చేసి 5సంవత్సరాల కాలపరితికి వడ్డీతో సహా చెల్లించాలన్నారు. హైకోర్ట్ ఆదేశాల ప్రకారం ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి కార్మికుల ఐక్యతను గుర్తించాలన్నారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం 8 గంటల పని దినాలకు యాజమాన్యం తిలోదకాల పలికి 14 నుండి 16 గంటలకు పెంచిన పనిభారాలను తగ్గించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేసి విద్యుత్ బస్సూలను ఆర్టీసీ కొనుగోలు చేసినచో ఆర్టీసీలకు సబ్సిడీ,రాయితీలను ఇవ్వాలి,విద్యుత్ బస్సుల వలన ఏ ఒక్కరి ఉద్యోగం పోకుండ చర్యలు తీసుకుని విద్యుత్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లతో నడపాలి, ఆర్టీసీ గ్యారేజి సిబ్బందితో మెయింటనెన్స్ చేయించాలి,ఆర్టీసీలో ఔట్ సోర్సిగ్ నియామాకాలను రద్దు చేయాలన్నారు. వైస్ చైర్మన్ అబ్రహం మాట్లాడుతూ 25 మార్చి2025 న డా:సంజీవ రెడ్డి జాతీయ అద్యక్షులు ఐఎన్టీయుసి అద్యక్షతన జరపాలనుకున్న రాష్ట్ర విస్తృత స్తాయి జనరల్ బాడి సమావేశం అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున వాయిదా వేయడం జరిగిందని, కమిటీ సభ్యులు గుర్తించాలని తెలిపారు. సమావేశ తదుపరి కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో %దీ%.రమేష్ డిపో కార్యదర్శి,ఎస్.వెంకటేష్ ఉపాద్యక్షులు, %వీణ%.సుల్తాన్ ఫాష కశాదికారి,బొట్టు యాదయ్య,ఎన్.వెంకటేష్,టి.కుమార్, ఆర్ ఎస్ రెడ్డి, కె.వి రెడ్డి, ఎం మోహాన్,చంద్రకల తదితరులు పాల్గొన్నారు .

## నిజాయతీని చాటుకున్న ట్రాఫిక్ పోలీసులు....

**రోడ్డుపై దొరికిన రూ.1.5 లక్ష యాభై వేలు పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగింత**






మియాపూర్,మేజర్ న్యూస్ : ఆదివారం మధ్యాహ్నం నడిరోడ్డుపై ఎవరివో అనుకో కుండా రూ.500 నోట్ల కట్టలు పడిపోయాయి. ఆల్విన్ జంక్షన్ వద్ద పాయింట్ డ్యూటీ చేస్తున్న మియాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన రాజేష్ నోట్ల కట్టలను గమనించాడు. వెంటనే వాటిని మియాపూర్ పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. రోడ్డుపై పడిపోయిన మూడు నోట్ల కట్టల విలువ రూ. 1,50,000 ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలో పడిపోయిన నోట్ల కట్టలు ఎవరివి, ఎలా పడిపోయాయి అనే వివరాలను సీసీ కెమెరాల ఆధారంగా చెక్ చేశారు. ఈ క్రమంలో జి. మధుసూదన్ రావు మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన్న వద్ద ఉన్న డబ్బుల బ్యాగు పోయిందని పిర్యాదు తీశారు. తాను వృత్తిరీత్యా స్వర్ణకారుడిని అని, ఒక కస్టమర్ నుండి ముందస్తు చెల్లింపు తీసుకున్నానని చెప్పాడు. తిరిగి వెళ్ళేటప్పుడు, తన ఫోన్ కస్టమర్ ఇంట్లో మర్చిపోయిన మధుసూదన్ రావు ఫోన్ తీసుకోవడానికి తిరిగి వస్తుండగా బ్యాగు పోయిందని పోలీసులకు పిర్యాదు చేసాడు.డబ్బులు తనవే అని మధుసూదన్ రావు ఆధారాలతో నిరూపించాడు. ఈ మేరకు పోలీసులు మధుసూదన్ రావు వద్ద వివరాలు సేకరించి,విచారణ చేపట్టి కానిస్టేబుల్ రాజేష్ కు దొరికిన డబ్బుల బ్యాగును మధుసూదన్ రావు కు సాయంత్రం అప్పగించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి మధుసూదన్ రావు కృత్తజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం 7వ వార్షికోత్సవ వేడుకలు...

**పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని డైమండ్ హైట్స్ లో గల హనుమాన్ జంక్షన్ లో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం 7వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి లు పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, వంశీ, గంగాధర్, సుందరచారి,పిఎల్ఆర్ రావు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

